# చీకట్లో లేని నల్ల పిల్లి

## 1

ఆ ఆశ్రమం పేరు శాంతి ఆశ్రమం పెద్ద అక్షరాలతో రాసివున్న బల్ల టః పైగా కనిపిస్తుంది.

శరీరారోగ్యానికి వైద్యుని సంప్రదించి ఆరోగ్యం బాగు పరుచుకున్నట్టే మానసిక ఆరోగ్యంకోసం గూడా వైద్యం చేయించుకోవాలి జీవితం అనూల్యమైనది దానిని వ్యర్థము చేసుకోరాదు సార్థక చేసుకుంటే దైవఋణం తీర్చినట్టే హరిహరానంద.

ఆనాడు సాయంత్రం, మానసికంగా అనారోగ్యవతి అయిన ఒకస్త్రీ నీరసంగా నడిచివచ్చి హరిహరానంద కెదురుగా నిలబడి దణ్ణంపెట్టింది.

హరిహరానంద సాదరంగా ఆహ్వానించారు. కూచోమ్మా! నిలబడే వున్నావేమి. అందరమూ భగవంతుని బిడ్డలమే నామధేయ మేమి?

స్వామీ! నాపేరు ఇందిర అని కూచున్నది.

అమ్మా? నిన్ను చూస్తే చీకట్లోలేని నల్లపిల్లి కోసం వెతికి వేసారి పట్టున్నది వదలిపోయి నీరసించావు లేనిదానికోసం వెలికావా? ఉన్నట్టు భ్రమకలిగిందేమో. తెలివిగల మనిషికీ లేనిమనిషికీ తేడాయేమనగా చీకట్లో తిరుగుతున్న నల్లపిల్లిని వెతికి పట్టుకుంటాడు తెలివిగల వ్యక్తి తెలివితప్పినవాళ్లు చీకట్లో లేని నల్లపిల్లి పట్టాలని ఆరాటపడతారు. తెలివియొకింత లేని

యెడ తృపుడనై కరిభంగి సర్వమున్ తెలిసితినంచు గర్విత మతినై, అని వృత్తి అలాగా మొదట కనబడినట్టు భ్రమకలిగి తర్వాత అదికనపడ అదేదీ అని వెతికి నీరసించావేమో ప్రపంచాన్ని ఉన్నదాన్ని వున్నట్టు చూసి ఆనందించాలి సత్యం తెలిసినంత ఆనందం కలుగుతుంది పెళ్లిగూడా అంతే యేదో చూసి పెళ్లి చేసుకుంటారు తర్వాత తాను చూశావనుకున్నాది కనపడక వెతలపాలౌతారు మొదట కనిపించినదానితోనే కాలం గడపాలి అదీ తెలివీ సమర్థతా అంటే ఇంద యీకొబ్బరి నీరు తాగి సేదదీరు మెల్లిగా చెప్పు దేనికోసం వెతికావు?

ఆనందస్వామి చల్లని తీయని కొబ్బరి నీరు అందమైన ప్లాస్టిక్‌గ్లాసులో పోసి తెచ్చి యిందిర ముందుంచాడు చల్లని చూపు తీయనిమాట సింపతీ వినిపించింది ఇందిర గ్లాసందుకుని తాగింది సేదదీరింది.

నమస్కారం స్వామీ? లేదని తెలియకె వెతికి వెతికి వేసారాను తెలివిలేదనియిప్పుడు తెలిసింది, అని లేచివెళ్ళి గ్లాసు కడిగితెచ్చి బోర్లించింది తలవంచుకు కూచున్నది.

యేమిటి వెతికావు? యెందుకు అందలేదు వుందని యెందుకనుకున్నావు? అంతకు ముందు కనబడేదా? నీవే చూశావా? నిన్ను నమ్మించారా వున్నదనీ?

ఇందిర తలెత్తి చూసింది దైవం మనిషిరూపంలో కూచుని నవ్వుతున్నట్టే తోచింది స్వామి నవ్వుముఖం సింపతీవున్నట్టు తోచింది సానుభూతి అందిస్తున్నట్టు కనబడి దానికోసమే తిరి

గాను మాటలలాగే వినబడినై అనవసరంగా నాగోడూ చెవ్పు కున్నాను అదంతా తెలివితక్కువేనని తెలిసివచ్చింది అని మొహం కొంగుతో అద్దుకున్నది.

తల వూపుతూ విన్నాడు ఆనంద సరే తెలిసిపోయింది గనక నే చెప్పేదేమీలేదు ఆశ్రమానికెందుకొచ్చావో తెలుసు కుందాము వ్యధయింకాపిడిస్తున్నదా? దాన్ని తీసివేయాలా? మాటల్లోసింపతీ కావాలా? తప్పమరొకరిపై నెట్టాలా?

ఆనందుని నవ్వుమొహం చూసింది యిందిర చిన్న బిడ్డతో ఆడుతున్నట్టు తన ఫీలింగ్స్‌తో ఆడుతున్నాడు స్వామి.

అవన్నీ మీరే వూహించి యేమి చేయాలో గూడా చూడండి స్వామీ. అని దణ్ణం పెట్టింది.

సరే చూద్దాము సంసారవిషవృక్ష స్యద్వేఫలే అమృతే, వాటిని కోసితినాలి ఆరెండు పళ్లూ యేవి అనగా కావ్యామృత రసాపానం. సత్సంగతి ఫిలాసఫర్ యేమన్నాడో గుర్తు చేసు కుందాము ప్రేమ అనేదిలేదు మనమే పాదుచేసి విత్తనం నాటి, మొక్క పైకిరాగానే పెంచి యెరువు వేసి నీళ్లుపోస్తూ కలుపు మొక్కలు పీకేస్తూవుంటే, ఆప్రేమ అనే చెట్టు పెరిగి ఫలాలు హిస్తుంది ఆరమొగ్గాక కోసితినాలి అలాగే తక్కినవిషయాలూనూ పంచేద్రియాలు మనని నమ్మిస్తాయి నమ్మి నామేల్కొని సత్యామే గుర్తించాలి సంఘజీవులము అడవిలో వుండలేము. అడవిలో చెట్టుమీద వుండగలిగిన పక్షికే పొద్దుబోదు జతపక్షి కోసం చూస్తుంది మైళ్లకొద్దీ యెగిరి అహారకోసం వలసవెళ్తుంది

గుంపులోవుండాలనే కోరుతుంది మనచుట్టూ వున్నవారిని, వున్నట్టుగానే చూసి గ్రహించి ఆనందించాలి మనసు నిర్మలంగా వున్నప్పుడు వారే అందంగా కనబడుతూ ఆనందమిస్తారు అదే దైవలీల ఇకసింపతీ యెందుకు యెప్పుడు కనబడలేదో రెండు ఉదాహరణలు చెప్పు నేను నీవ్యధ తుడిచివేయగలను అన్నాడు చిరునవ్వు చిందిస్తూ.

నవ్వుతారేమో స్వామీ! తలదించుకున్నది.

అబ్బె అలాటిదేమీ వుండదు. స్వామినిగదూ తలవూపుతూ వింటాను సాల్వ్ చేస్తాను. పోనీ కళ్లుమూసుకోనా?

నవ్వుదాచలేక నవ్వుతూతలెత్తి అన్నది ఇంది.

అక్కర్లేదు స్వామీ తనమూలకంగా సంఘానికి వెలియై, తొక్కినమార్గం పూలబాటకాక ముళ్లబాటకాగా యేకాకినై, అంతాకోల్పోయి, తల్లినికాబోతూ సింపతీకోసం వెతికాను దారుణమైన షాక్ తాకింది ఆమగడు వచ్చి, నిన్నెవరూ యేమనలేదు నువ్వే యెవరోయేదో అంటున్నారు, అన్నారు అని వూహించుకుని, వ్యధకోరితెచుకున్నావు అనటమేకాక, వేరేస్త్రీల కష్టాలూ, పాతివ్రత్యమూ వెతలూ ఆనారోగ్యమూ, వర్ణించి వర్ణించి చెప్పాడు. ఆనందుని విశాలమైననుదురు వెన్నెలలాగాతోచింది. పెద్దకళ్లు చల్లనిచూపు.

నీభ్రమ నీకు తెలిసిరాలేదు తల్లీ అది మిసికు చీకట్లో లేని నల్లపిల్లిని పట్టాలని వెతికావు పరిస్థితులు తారుమారై, అంతా అంధకారమై, చీకట్లోనిలబడా అలా వెతికావు మొదట యేభ్రమకులోనైనావూ. జెంటిల్‌మాన్ అని అదికాదని సత్యమెదురు పడగా

దాని నీగుర్తించక సింపతీ దొరకలేదని మరోవెతతెచ్చి పెట్టు కున్నావు మొదటినిం మగని చేష్టలు గుర్తు చేసుకునివుంటే, బిగి నింగ్ నించీ ధూర్తగోపాలుడేనని గుర్తువచ్చేది సింపతీకోసం వెతికేదానివి గాదు,

నిజమే స్వామీ అంతెతెలివిలేదన్న మాటే.

రెండోది చర్చిద్దామా, వద్దా? జ్యోతి కనపడిందా?

పోనీ అదీ చెప్తాను స్వామీ: అలాగే వానితోనే కాలక్షేపం చేస్తూ వోపుష్కరకాలం గడిపాను మళ్లాయెండమావుల వేపు నడిపించి అత్తదగ్గర వదిలేసి యెటోపోయాడు పురుషుడు అత్త నించీ సింపతికోసం వేయికళ్లతో వెతికాను యెన్నిమాటలు పడ్డావో యెన్ని యిక్కట్లు దాటావో అని వీపు మీద రాస్తుందను కున్నా. అవీ మరుమరీచికలేనని తెలిసింది.

అత్తయేమన్నదీ?

నానత్తారింటో అడుగు పెట్టినప్పటినించీ యెన్నికష్టాలను భవించిందో, యెన్నియితనబవాలైందో, కన్నబిడ్డలకోసం యెన్నిత్యాగాలు చేసిందో చెప్తూ, నాపద్దనించే సింపతీలాగా లని చూసింది.

ఆనంద ఓదార్పుగా తలవూపినవ్యాడు. చూశావా? ఆమె అప్పటికి సెప్తునేరియన్ అయివుంటుంది. పొద్దుబోదు కంపెనీ వుండదు శ్రోతయెప్పుడందుతుందా అని యెదురుచూస్తు వుండి వుండాలి మెనీ యె పీపుల్ కాలెడాక్టర్ ఓన్లీపురే నాడియన్స్ని అని లోకోక్తి సరిగ్గా సమయానికి నువ్వుండావు నీ విషయాలెత్తి

చర్చిస్తే, తన పొరపాట్లూ తప్పులూ, చాదస్తం బైటపడతాయి అందుకని తానెంత కష్టజీవియో, మానసిక వెతయెలాకుంగదీసి అకాల వృద్ధాప్యం తెచ్చిందో చెప్పింది అంటే తెలివిగలది అన్నమాట చీకట్లో తిరుగుతున్న నల్లపిల్లిని వెతికి పట్టింది నీకు దొరకని సింపతీ ఆమెకి దొరికింది మనం గూడా అలాటి తెలివి తేటలు సంపాయించాలి.

దేశాలు గూడా అంతేనమ్మా కప్పదాట్లేస్తూ తెలివి తేటలు చూపుతాయి అన్నాడు,

ఇందిర తేలికపడినమనస్సుతో, నవ్వుమొహంతో లేచింది

నమస్కారం స్వామీ ఇపుడు నామనస్సు నిర్మలంగా ఉన్నది అన్నది.